# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,29 జనవరి 2024




## సొంత ఖర్చులతో రహదారికి మరమ్మతులు చేసిన జనసేన ఇంచార్జ్ బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** సమస్య ఉందని తెలిస్తే టక్కున ప్రత్యక్షమై సమస్య తీర్చే ప్రజా నాయకుడు జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు అని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవలకురిసినభారీవర్షాలవల్లపోలవరం నియోజకవర్గం లో చాలా రోడ్లు దెబ్బతిన్నాయి అయితే జీలుగుమిల్లి బుట్టాయిగూడెం రహదారి నియోజకవర్గంలో ప్రధాన రహదారి కావడం అందునా వాహనాలు అత్యధికంగా తిరిగే ప్రాంతం కావడంతో గోతుల వలన, రహదారి కిరువైపులా ఉన్న తుప్పల వలన వాహన సోధకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మలుపుల వద్ద ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. అయితే స్థానిక ఎమ్మెల్యేకు, సంబంధిత అధికారులకు అధికార పార్టీ నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం నెలలు గడుస్తున్న రహదారులు మరమ్మత్తుల పనులు లేకపోవడం వల్ల పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిర్రి బాలరాజు ఆదివారం తన సొంత ఖర్చుతో జెసిబి తో తుక్కు తొలిగింపు పనులు, గుంతల పూడికలు చేయించారు.ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి ప్రజల సమస్యలు తీర్చడానికి అధికారంలో లేనప్పటికీ తాను ప్రజల సమస్యలపై పోరాడుతానని ప్రజల సమస్యలు తీర్చడంలో తన వంతు బాధ్యతగా తన పాత్ర పోషిస్తానని నిరాడంబరంగా ఆయన పేర్కొంటున్నారు. సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ జనసేన పార్టీ అక్కడికి వస్తుంది సమస్య పరిష్కరిస్తుంది అన్నారు. అధికారం లేకుండానే ఇన్ని పనులు చేస్తే అధికారం ఇస్తే ఇంకెన్నో మంచి పనులు చేస్తారని అని ప్రజలు భావిస్తున్నారు.ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల కార్యదర్శి చిర్రి రాంపండు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూజివీడు 'దేశం'లో తిరుగుబాటుకు

# రంగం సిద్ధం?

**- పెనమలూరు వైసీపీ ఎమ్మెల్యే కొలుసు పార్ధసారథి టిడిపిలో చేరడం అనివార్యమైన పరిస్థితి**

**- తనకు సహకరించాలంటూ పలువురికి ఫోన్లతో గరం గరంగా ముద్దరబోయిన వర్గం!**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టిక్కెట్ పెనమలూరు శాసనసభ్యులు కొలుసు పార్థసారధికి దాదాపుగా ఖరారు అయినట్లు తెలుస్తోంది. ఆయన అతి త్వరలోనే తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకోవడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఆదివారం చాట్రాయి మండలానికి చెందిన ముఖ్య తెలుగుదేశం పార్టీ నాయకులకు పార్థసారథి నేరుగా ఫోన్‌చేసి చంద్రబాబు నాయుడునాకు టికెట్ కన్ఫర్మ్ చేశారు. మీరు నాకు సహకారం అందించాలని కోరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డికి పార్థసారథి ఫోన్ చేసి సహకరించాలని కోరారు. ఈ విధంగా మరికొందరికి ఫోన్ చేసినట్టు సమాచారం. దీనితో ఇక్కడ టిడిపి నుంచి రెండుసార్లు పోటీ చేసి, ఇంతకాలం పార్టీ కార్యక్రమాలు చురుకుగా నిర్వహిస్తూ మూడోసారి పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దర బోయిన వెంకటేశ్వరరావు టిడిపి పై తిరుగుబాటుబావుటాఎగరవేసేందుకు సమాయత్తమవుతున్నారా అనే చర్చ నియోజకవర్గంలో ఆరంభమైంది. ఎ ప్ప టి నుం చో నియోజకవర్గ టిడిపికి వెన్ను దన్నుగా ఉంటూ , ఆర్థికంగా నష్టపోతూ పార్టీని ముందుకు తీసుకు వెళుతూ, చివరికి పోటీ చేసే సమయానికి ఇతర పార్టీ నుంచి వచ్చిన వారికి టికెట్టు కేటాయించడంపై మాజీ ఎమ్మెల్యే ముద్దర బోయిన రగిలిపోతున్నారు. చంద్రబాబు నాయుడు తనకు టికెట్టు కేటా ఇస్తామని హామీ ఇచ్చారని, ఎట్టి పరిస్థితిలో తనకే టికెట్ వస్తుందని, లేనియెడల తన సత్తా చూపిస్తానంటూ ముద్రబోయిన వెంకటేశ్వరరావు తన అనుచరుల వద్ద మనోగతాన్ని వెల్లడించారని తెలిసింది. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు వెంకటేశ్వరరావు తన ముఖ్య అనుచరులతో ఆదివారంరాత్రిసమావేశం నిర్వహించుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అయితే టికెట్టు తనకు వస్తుందని ధీమా మాత్రం వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్థసారథి మాత్రం నూజివీడు నియోజకవర్గంలోని తెలుగుదేశం ముఖ్య నాయకులకు, బీసీ నాయకులను కూడగట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ పరిణామం ముద్దర బోయినకు కంటిమీద కునుకు లేకుండా చేసింది. ఇప్పటివరకు నూజివీడు తెలుగుదేశం పార్టీ టికెట్ విషయంలో సొంత పార్టీలోనే తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న ఆయన కు పార్థసారథి రూపంలో వెన్నుపోటు దారితీసింది. పార్థసారధి, ముద్దర బోయిన ఒకే సామాజిక వర్గానికి చెందినవారు. ముద్దర బోయినను తెలుగుదేశం పార్టీలోనే కొందరు కమ్మ సామాజిక వర్గం నేతలు వ్యతిరేకిస్తూ వస్తున్నా రు. ఈ నేపథ్యంలో కమ్మ సామాజిక వర్గం నేతలు పార్థసారథి వైపునకు మళ్లేందుకు సుముఖంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే పార్థసారథి భార్య కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆమె తరపు బంధువులు కూడా సారధికి మద్దతుగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద తెలుగుదేశం రాజకీయాలు నూజివీడు నియోజకవర్గంలో రసకందాయంగా మారాయి.

## నూజివీడు టిడిపి టికెట్ నాదే

**- మాజీ ఎమ్మెల్యే ముద్దర బోయిన**



**నూజివీడు,మేజర్‌న్యూస్:**నూజివీడు నియోజకవర్గం టీడీపీటికెట్ నాదేనని మాజీ శాసన సభ్యులు, నూజివీడు టీడీపీ ఇంచార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు వెల్లడించారు.ఆదివారం సాయంత్రం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేఖరులతోమాట్లాడుతూ నూజివీడు టికెట్ విషయంలో ఎటువంటి మార్పు లేదన్నారు. గతంలో పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తనకే టికెట్ ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ఎట్టిపరిస్థితులలో మార్పు జరగదనే నమ్మకం ఉందన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్ధసారధి కి నూజివీడు టికెట్ టిక్కెట్ ఇచ్చారనేది వైస్సార్సీపీ చేస్తున్న ప్రచారమని ఆరోపించారు. ఇదంతా కొలుసు పార్ధసారధి ఆడుతున్న నాటకమని అన్నారు.



## నా రాజకీయ భవిష్యత్తు నాకు - దేవుడుకే తెలుసు

**వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వెళతా**

**ముదునూరి వలె దోచుకోలేదు. . మాజీ మంత్రి కొత్తపల్లి**



**నరసాపురం,మేజర్‌న్యూస్:** నా రాజకీయ భవిష్యత్తు నాకు దేవుడికే తెలుసని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. ఆదివారంఆయన నివాసంలో అభిమానులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినంతకాలం కులమతాలకు అతీతంగా అందరి ప్రయోజనాలను చూసానని, పార్టీలు, వర్గ ప్రయోజనాలు పట్టించుకోకుండా అందరికీ సమాన ప్రాతినిధ్యం ఇచ్చానన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా ఎంపీగా పనిచేసినప్పటికీ ఆస్తులు ఏమి కూడబెట్టుకోలేదని, స్వచ్ఛమైన పాలన అందించానన్నారు. గ్రామాలలో సర్పంచులకు ప్రాధాన్యతనిచ్చి వారి ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. 30 ఏళ్ల క్రితం జన్మభూమి కార్యక్రమంలో వేసిన రోడ్లు చెక్కుచెదరలేదని, ఇటీవల కాలంలో26 కోట్లతో అభివృద్ధి చేసిన ఏటిగట్టు పగిలిపోయిందన్నారు. నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రసాదరాజు అవినీతికి అలవాటు పడి, నర్సాపురం నియోజకవర్గ ప్రజలతో చెలగాటమాడుతున్నారని దుయ్య బట్టారు.వరదలు వానలు లేకుండా ఏటుగట్టు పగిలిపోవటం దుర్మార్గమైన పనిఅని అది పూర్తిస్థాయిలో పగిలిపోయి ఉంటే నరసాపురం ప్రజలు ఏమైపోయే వారని అన్నారు. నాణ్యతలేని పని చేయటం వల్ల 26 కోట్ల రూపాయల పని బూడిదలో పోసినట్లు అయిందన్నారు. నరసాపురం కి రావలసిన జిల్లా కేంద్రం భీమవరం తరలిపోవడానికి ప్రసాద్ రాజు కారణం అన్నారు.

అతను స్థానికుడు కాదు కాబట్టి నరసాపురంను నట్టేట ముంచారని ఉద్వేగభరితంగా మాట్లాడారు. రాబోయే ఎన్నికలలో మీ అందరి అభిమానంతో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపెడతానన్నారు. తాను ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి నానియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేశానని, స్థానికుడి కాకపోవటం వల్ల ప్రసాద్‌రాజుఈ నియోజకవర్గాన్ని నాశనం చేసేందుకు చూస్తున్నాడు అన్నారు. రాబోయే ఎన్నికలలోస్థానికత లక్ష్యంగా గతంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారన్నారు.ఈ సమావేశానికి నియోజకవర్గ నుండి కొత్తపల్లి అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న నాయుడు



**నరసాపురం,మేజర్‌న్యూస్:**రాయపేటలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజరామ్మోహన్ నాయుడు మిత్రుడు బండారు విశ్వ మోహన్ కుమార్ సతీమణి భాగ్య లక్ష్మి అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయుడుకు వేద పండితులు ఆశీర్వచనాలు అందిం చారు.అనంతరం ప్రసాద వితరణ జరిగింది.దేవాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించ బడిన అన్న ప్రసాద షేడ్‌లో భక్తుల సౌకర్యార్థం రామ్మోహన్‌నాయుడు స్ఫూర్తితో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వ మోహన్ కుమార్ ధన సహాయంతో సీలింగ్ ఫ్యాన్లు యతి రాజ రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా కమిటీ వారికి అందించారు.

ఈ కార్యక్రమంలో కొప్పినీడి చిన గంగయ్య, దామిసెట్టి మురళీ కృష్ణ నిమ్మకాయల గోపాల రావు,సంకుభాస్కర్ నాయుడు, మల్లాది మూర్తి,కోటిపల్లి కన్నబాబు,నందా రామ కృష్ణ,నిమ్మ కాయల బాబ్జీ,బోగిరెడ్డి ముత్యం, కుంచే ఈశ్వర రావు, చినిమిల్లి నాగు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూర్‌లో ఐటీడీఓ పిఓ పర్యటన

**కూరం కోసి, బిడ్డకు పరామర్శ -ఆసుపత్రి సిబ్బందికి అభినందన**





**కుక్కునూరు.మేజర్‌న్యూస్:** కుకునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న కూరం కోసిని ఆదివారం కె ఆర్ పురం ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, ఎక్స్ అఫీషియో జాయింట్ కలెక్టర్ యం.సూర్య తేజ పరామర్శించి తల్లి, బిడ్డ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న పిహెచ్‌సి మెడికల్ సిబ్బంది, పార మెడికల్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, కూరం కోసి ఆరోగ్య పరిస్థితి, ఆస్పత్రి కి వచ్చిన సందర్భలో ఎదురైన సంఘటనల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుక్కునూరు మండలం,జిన్నెల గూడెంకు చెందిన కూరం సన భార్య కూరం కోసి ఈనెల 26 వ తేదీ ఉదయం పురిటి నొప్పులు మొదలైన వెంటనే సుమారు ఉదయం 7.30ప్రాంతంలో అశా కార్యకర్తకి సమాచారం అందించారన్నారు. ఆశ కార్యకర్త వెనువెంటనే సచివాలయం ఎ.ఎన్‌యం,మెడికల్ ఆఫీసర్‌కి సమాచారం అందించాగా,వారు ఫీడర్ అంబులన్స్‌కు మరియు మిగిలిన మెడికల్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంజరిగింది. కూరంకోసి ని దగ్గరలో ఉన్న రోడ్డు మార్గానికి వాహనం వెళ్ళ గలిగే చోటుకు డోలిద్వారా పేషెంట్‌ని తీసుకువచ్చి అక్కడి నుండి మెడికల్ సిబ్బంది సహాయంతో పిహెచ్‌సి వరకు వాహనం ద్వారా పేషెంట్‌ని చేర్చడం జరిగింది. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. వారికి ఆరోగ్య పరంగా ఇంకా ఏమైనా ఆరోగ్య అవసరతలుఉంటే మెరుగైన వైద్యం అందిచాలని వైద్యులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. ఈ సందర్భంగా సకాలములో స్పందించిన వైద్యశాఖ అధికారి, ఇతర యంత్రాంగాన్ని ప్రాజెక్ట్ అధికారి సూర్య తేజ అభినందించారు అనంతరం స్థానిక ఎస్టీ బాలికల హాస్టల్ను సందర్శించి అక్కడ ఉన్న రికార్డులను పరిశీలించారుఈసందర్భంగ స్థానిక డ్రైనేజీ సమస్యలను సర్పంచ్ రావు మినా వినోద్ పిఓ దృష్టికి తెలియజేయగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులను సోమవారం నాడు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు.

## పెద్ద గోపురం ఈవోకు సత్కారం



**పాలకొల్లు ,మేజర్‌న్యూస్:** శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి, ఏళ్ళసూర్య నారాయణను,భారతగణతంత్ర దినోత్స వం సందర్భంగా ఉత్తమ ఉద్యోగిగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ పిప్రశాంతి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు, ఈ సందర్భంగా దేవస్థానమునందు ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, సభ్యులు పురోహితులు ఆయనను ఆదివారం సత్కరించారు, ఈ కార్యక్రమంలో రేపాక వారి సత్రం ఫౌండరీ చైర్మన్ రేపాక వీర్రాజు , అలాగేఅన్నదాన కమిటీ సభ్యులు జంధ్యం ఉప్పరి మాజీ ధర్మకర్త నాలం బాబి భక్తులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## పులి తిరిగిన ప్రదేశం తనిఖీ

**ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్. ఏ.కె.నాయక్, రాజమహేంద్రవరం ముఖ్య అటవీ సంరక్షణాధికారి వై.శ్రీనివాసరెడ్డి,రాజమహేంద్రవరం డిఎఫ్‌వో (ఎఫ్‌ఎస్‌పి) ఏ.త్రిమూర్తులు రెడ్డి,డి ఎఫ్ వో రవీంద్ర ధామ సమీక్ష ..**

**పెద్దపులి విషయంపై ఎటువంటి సమాచారం ఎవరికైనా తెలిసినా టోల్ ఫ్రీ నెం. 1800-425-5909 తెలిజేయలి ..**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం మొండూరు , దెందులూరు మండలం మేదినవారిపాలెం గ్రామ సమీపములలోపులి సంచారం అవుతున్నట్లు పులి పాద ముద్రికల వలన సమాచారము తెలిసినట్లు డి ఎఫ్ వో రవీంద్ర ధామ చెప్పారు.ఆదివారం మంగళగిరి ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణాధికారి, (వన్యప్రాణుల విభాగము) చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్. ఏ.కె.నాయక్, రాజమహేంద్రవరం ముఖ్య అటవీ సంరక్షణాధికారి వై.శ్రీనివాస రెడ్డి,రాజమహేంద్రవరం డి ఎఫ్ వో (ఎఫ్ ఎస్ పి) ఏ.త్రిమూర్తులు రెడ్డి సదరు పులి తిరిగినప్రదేశమును తనిఖీ చేసారు. పులియొక్క కదలికలను గుర్తించుట గురించి, సమీపగ్రామాల లోని ప్రజలకు, వారి పశువులకు ఏవిధమైన హాని జరుగకుండా తీసుకోవలసినచర్యలపై తగు సూచనలు చేశారు.ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్‌పరిధిలోగల దెందులూరు మండలం పెరుగు గూడెం గ్రామ సమీపంలో సంచరిస్తున్న జంతువు పాదముద్రల పరిశీలించిన పిమ్మట పెద్దపులి పాదముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించడమైనదని జిల్లా అటవీశాఖ అధికారి రవీంద్రధామ వివరించారు.ఏలూరు అటవీ క్షేత్రం ఏలూరు సెక్షన్ రామసింగవరం బీట్ పరిధిలో గల దెందులూరు మండలం పెరుగుగూడెం గ్రామ సమీపంలో మొక్కజొన్న తోటలో శరీరంపై బంగారు మచ్చలు కలిగిన జంతువును ఈనెల 26వ తేదీన కొంతమంది చూచి సదరు జంతువు పెద్దపులిలాగ ఉందని సమాచారం ఇచ్చియుండగా సదరు ప్రదేశాన్ని అటవీశాఖ సిబ్బంది క్షుణంగా పరిశీలించిన పిమ్మట సదరు ప్రదేశంలో జంతువు పాదముద్రలు సుమారు 18 సె.మీ. నిలువుగా 18 సె.మీ. అడ్డంగా కలిగియున్నవని, కనిపించిన జంతువు పాదముద్రలు పరిశీలించిన పిమ్మట అవి పెద్దపులి పాదముద్రలుగా ప్రాథమికంగా నిర్ధారించడమైనదన్నారు. ఈ జంతువు సంచరిస్తుందన్న వార్త గ్రామ ప్రజలకు తెలియడంతోవారు భయభ్రాంతులకు గురికాకుండా అటవీశాఖ సిబ్బందిని టీమ్‌లుగా విభజించి పెద్దపులి కదలికలను నిరంతరం గమనిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో కనిపించిన పెద్దపులి వలన సదరు గ్రామానికి చెందిన ప్రజలకు గానీ, పశువులకు గానీ ఎటువంటి హానీ జరిగియుండనప్పటికీ సదరు గ్రామ ప్రజలు అడవి జంతువు సంచరిస్తున్న ప్రదేశంనకు ఒంటరిగా వెళ్లరాదని, గేదెలను, ఆవులను, మేకలను సదరు ప్రదేశానికి తొలుకొని వెళ్లరాదని సూచనలు ఇవ్వడం అయిందన్నారు. సదరు పెద్దపులి కదలికలు గురించి సమీప గ్రామాల్లోని ప్రజలుఅప్రమత్తంగాఉండాలని సూచించడమైయిందన్నారు. సదరు జంతువు గురించి ఎటువంటి సమాచారం ఎవరికైనా తెలిసిన ఎడల అటవీశాఖకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబరు.1800-425-5909 కు తెలియజేయాలని ఆయన కోరారు. పెద్దపులి ద్వారా ప్రజల పెంపుడు జంతువులకు గానీ, వారికి గానీ, ఎట్టివిదమైన నష్టం కలిగిన ఎడల వెంటనే పైన తెలిపిన టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేసిన ఎడల ప్రభుత్వం వారికి వెంటనేఅటవీశాఖద్వారానష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. పశువుల పాకలవద్ద రాత్రిపూట ఎక్కువ వెలుతురు వచ్చే విధంగా దీపాలను ఏర్పాటు చేసుకోవాలని రాత్రి సమయంలో బయట తిరగరాదని, ఇందుమూలంగా ప్రజలకు ఆయన తెలియజేశారు.పులికి ప్రజలు ఎవరైనా ఏవిధమైన హానీ అనగా ఉద్దేశ్యపూర్వకంగా గాయపరచుట గానీ, చంపుటగానీ, చేసిన ఎడల వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం శిక్షార్హులని ఆయన తెలియజేశారు. వివిధ సామాజిక మాధ్యమాలలో పులినిగురించి వస్తున్న అవాస్తవాలను నమ్మరాదని ఆయన కోరారు.

## కాకినాడ పార్లమెంట్ బిజెపి జిల్లా ఇన్‌ఛార్జ్‌గా రావూరి సుధ



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** కాకినాడ పార్లమెంట్ జిల్లా ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ బీజేపీ నాయకుడు రావూరి సుధ నియమితులయ్యారు.రావూరి సుధ గతంలో అనేక పదవులను చేపట్టారు, 2019 ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గ అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా పోటీ చేశారు,గత ముప్పై ఏళ్లుగా పార్టీకి సేవలు అందిస్తు,ఉభయ గోదావరి జిల్లాలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్న రావూరి సుదకి పదవి రావడం పట్ల పలువురు పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతను బాధ్యతయుతంగా నిర్వర్తిస్తానని,గత ఐదు ఎన్నికలలో క్రియాశీలకంగా పని చేసిన అనుభవంతో గోదావరి జిల్లాలో బీజేపీ జెండా ఎగరవేయడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.1998 ఎన్నికలలో కృష్ణంరాజు గెలుపుకు కాకినాడ పార్లమెంట్ స్థానంలో పని చేసాను అని తిరిగి అదే పార్లమెంట్‌కి ఇన్‌ఛార్జ్‌గా రావడం ఎంతో ఆనం దంగా ఉందని నాయకులను అందరిని కలుపు కుని తిరిగి ఆ స్థానంలో బీజేపీ సత్తా చూపిస్తామని అన్నారు. తనను నమ్మి ఇంత బాధ్యతను తనపై ఉంచిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి,ప్రధానకార్యదర్శి కాశీ విశ్వనాధ రాజు, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి కి,కార్యదర్శి భూపతిరాజు శ్రీనివాస వర్మ ,రాష్ట్ర ప్రవాస్ యోజన కన్వీనర్ పాక సత్యనారాయణ ,పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ , సంఘ పరివార క్షేత్ర పెద్దలకు,బిజెపి రాష్ట్ర,జిల్లా నాయకులకు,కార్యకర్తలకు, అభిమానమిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కలిసికట్టుగా విజయం దిశగా 'దేశం' - జనసేన ఉమ్మడి వ్యూహం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** త్వరలో జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం రెండు పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలని ఆ పార్టీ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సీట్ల సర్దుబాటులో ఏ పార్టీకి సీటు వచ్చిన, ఎవరికి వచ్చినప్పటికీ విజయం సాధించేందుకు కృషి చేయాలని ఇరు పార్టీల నాయకులు అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర పార్టీ అధిష్టానాల పిలుపునిచ్చిన అనంతరం నర్సాపురంలో తెలుగుదేశం జనసేన పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఆ పార్టీ యువ నాయకుడు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు, నియోజకవర్గ ఇన్చార్జి పొత్తూరి రామరాజు టికెట్ ఆశిస్తున్నారు. జనసేన పార్టీ నుండి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ ఆశిస్తున్నారు. విభేదాలు వీడి ముగ్గురులో ఎవరికి సీటు వచ్చినప్పటికీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తీర్మానానికి వచ్చారు. ఆర్థికపరంగా ఇబ్బందులు రాకుండా సీటు ఎవరికి వచ్చిన సర్దుబాటు చేసుకునేందుకు ఇరు పార్టీల నేతల అంగీకారానికి వచ్చారు.దీనిలో భాగంగా నర్సాపురం మండలం, మొగల్తూరు మండలాల్లో ఇరు పార్టీలోని ముఖ్య నాయకులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేశారు.

ఈ నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ముదునూరి ప్రసాద్ రాజు నియోజవర్గ ప్రజలను మోసం చేశారని, ముఖ్యమంత్రి ద్వారా శంకుస్థాపన చేసిన ఒక్క పని కూడా ముందుకు కదల లేదని, ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా, సమావేశాలు నిర్వహించి మరింత ముందుకు సాగాలని ఇరు పార్టీల నాయకులు నిర్ణయం తీసుకున్నారు. నరసాపురం కి రావలసిన జిల్లా కేంద్రం భీమవరం తరలిపోవడం, సుమారు 3200 కోట్లు విలువ చేసే పనులకు ముఖ్యమంత్రి సంకుస్థాపన చేసిన అడుగు కూడా ముందుకు కదలక పోవటం తదితర విషయాలపై విస్తృత ప్రచారం చేయాలని ఇరు పార్టీల నేతలు సూచించారు. గడిచిన ఎన్నికల్లో వశిష్ట వారధి నిర్మించకపోతే మరలా ఓట్లు అడగను అని చెప్పిన ప్రసాదరాజు త్వరలో జరగబోయే ఎన్నికలలో ఓట్లు ఎలా అడుగుతారు అంటూ వారు ప్రశ్నించారు. ఏది ఏమైనా ఇరు పార్టీల నేతల కలిసి సమావేశాలు నిర్వహించటం శుభ పరిణామం అని ఇదే తీరు కొనసాగితే ఉమ్మడి అభ్యర్థి విజయం ఖాయమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం
29 జనవరి 2024


# ఉత్తమ అధికారిగా ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజ



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** వృత్తిని దైవంగా భావించి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్న ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్య తేజకి ఉత్తమ అధికారి అవార్డును జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరులో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ శుక్రవారం ఈ వార్డును అందజేశారు.ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కష్టపడి పని చేసి ఎంతోమంది పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో పిఓ సూర్యతేజ కృషి చేశారని ఆయన కొనియాడారు. మారుమూల కొండ రెడ్డి గ్రామాల్లో నివసిస్తున్న కొండ రెడ్లకు ఉచితంగా మీటర్లు అందజేయడం వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడంలో సూర్య తేజ కీలక పాత్ర పోషించినట్లు తెలియజేశారు. ఐటిడిఏ సూర్య తేజను జిల్లా స్థాయి అధికారులు ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ శాఖల అధికారులు ఆయన్ని అభినందించారు.

# ఏఎస్ఆర్ స్టేడియం వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు స్థానిక ఏ.ఎస్.ఆర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు డెంటల్ కేర్ వారిచే డాక్టర్ పుచ్చల రాజేశ్వరి బి.డి.ఎస్., ఎం.డీ.ఎస్ రూట్ కెనాల్ దంత వైద్య నిపుణులు దంత పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అక్బర్ , సెక్రెటరీనాగ విగ్నేశ్వర రావు,ట్రెజరర్ విశ్వనాథ్ మాధవరావు, ఉపాధ్యక్షులు కొమ్మా నాగరాజు,జాయింట్ సెక్రటరీ ఎస్.టి.ఓ శ్రీనివాసరావు,గౌరవఅధ్యక్షులు.ఎన్.జగతిషన్,ఎస్.కె సత్తార్,జంపాసూర్యనారాయణ, సాంబశివరావు, గొంతిన రామకృష్ణ తదితరులు అధిక సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు అనంతరం నిరుపేదలకు, వాకర్స్ అందరికీ సేవలందించిన డాక్టర్ ని వాకర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

# ప్రజా అధికారి డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్‌కు పురస్కారం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తూతిక శ్రీనివాస విశ్వనాథ్ జిల్లా పంచాయతీ అధికారిగా ఏలూరు జిల్లాకు సేవలు అందిస్తున్నారు. దేశం కోసం సైన్యంలో పనిచేసిన మాజీసైనికుడు కూడా. ప్రభుత్వ అధికారి అయినా ప్రజా సేవలో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు. గత కొంత కాలంగా డీపీఓ హోదాలో పంచాయతీ రాజ్ శాఖకు జిల్లాలో ఎనలేని సేవలు అందిస్తున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ కృషిని గుర్తించి 75వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా అతిధుల సమక్షంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీద జిల్లా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. భారత నౌకాదళంలో దేశానికి సేవలందించి విశ్రాంతి అనంతరం గ్రూపు-1 అదికారిగా ఎంపికై మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా తూర్పుగోదావరి జిల్లాలో ఉప్పాడ కొత్తపల్లి, గొల్లప్రోలు, అంబాజీపేట ఇలా అనేక మండలంలో ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తూ వచ్చారు. ప్రజా అదికారిగా పేరున్న డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్కరణ లకు కేంద్రభిందువు అయ్యారు.రాష్ట్రంలో నిరుపేదలకు ఇస్తున్న సామాజిక బద్రతా పింఛన్ పథకానికి 2014లో 'యన్టీఆర్ భరోసా' నామకరణం చేసి నాటి ప్రభుత్వం నుండి ప్రశంసలు అందుకున్నారు. పిఠాపురం నియోజకవర్గం, గొల్లప్రోలు మండలంలో మహిళలను సంఘటితం చేసి మద్యపాన ఉద్యమాన్ని నడపడిపి 'బెల్ట్ షాపులను' శాశ్వతంగా మూయించారు. సమసమాజ స్థాపన జరగా లంటే అసమానతలు లేని సమాజం కోసం అందరు కృషిచేయాలని కాంక్షించిన విశ్వనాథ్ తాను సేవలందించిన మండలాలలో మహాత్మా గాంధీ, జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేసి తోటి అదికారులకు ఆదర్శంగా నిలిచారు. రంపచోడవరం గిరిజన ఆవాసం యం. బూరుగుబంధలో కోయదొరల దాహార్తిని తీర్చి యుగాలుగా ఉన్న త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. 2021,2022 సంవత్సరంలో ప్రకాశం జిల్లా ఈడీ ఎస్సి కార్పొరేషనుకు సేవలు అందిస్తున్న సమయంలో మరుగున పడిన జీవో 492 బైటకు తీసి తనఖలో ఉన్న సుమారు 4000 ఎకరాల దళిత భూములను రుణ మాఫి చేయించి సుమారు 4000 నిరుపేద దళిత కుటుంబాల భూములను ప్రభుత్వ పరంగా ఉచితంగా ఇచ్చే ప్రయత్నం చేసి సుమారు 33 సంవత్సరాల సమస్యకు మోక్షం కల్పించారు. ప్రకాశం జిల్లా స్ఫూర్తితో ప్రభుత్వ తనఖాలో ఉన్న 24000 ఎకరాల భూములను వేలాది ఎస్సీ కుటుంబాలకు ఉచిత పంపిణి చేసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేసినప్పుడు కోవిడ్ విపత్తు సమయంలో జిల్లా ప్రజలను అప్రమత్తం చేసి లైవ్ శానిటేషయిన్, సూపర్ శానిటేషన్ కాన్సెప్ట్ పరిచయం చేసి సరైన పారిశుధ్య నిర్వహణతో ప్రజల మన్ననలు పొందారు. ప్రస్తుతం జిల్లా గ్రామ పంచాయతీ అధికారిగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర, ఆడుదాం ఆంధ్ర, సామాజిక సమతా సంకల్ప్ తదితర ప్రభుత్వ కార్యక్రమాలను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో సమర్థ వంతంగా నిర్వహించి ఏలూరు జిల్లా ప్రగతిని రాష్ట్రంలో ముందు వరసలో పెట్టినందుకు, ప్రజలకు చేరువుగా ప్రభుత్వ కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు జిల్లా యంత్రాంగం డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ సేవలను గుర్తించి ఉత్తమ సేవ పురస్కారం అందించింది.

## కానిస్టేబుల్ రమేష్‌కు విశిష్ట సేవా పురస్కారం



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** అంకితభావంతో విధి నిర్వహణ, విశిష్ట సేవలకుగాను ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏలూరులో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో భాగంగా ఈ పురస్కారం అందుకున్న ఐడి పార్టీ కానిస్టేబుల్ రమేష్ మాట్లాడుతూ విధినిర్వహణలో మరింత నిబద్ధతతో సేవలు అందిస్తానని ఆయన అన్నారు. భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో వరస హత్యలు కేసు సంబంధించి పై అధికారుల ఆదేశాలతో వారు ఇచ్చిన సూచనలతో దర్యాప్తులో కీలకపాత్ర పోషించిన రమేష్ ను పోలీసు ఉన్నత అధికారులు గుర్తించి అవార్డుకి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా భీమడోలు సిఐ భీమేశ్వర రవికుమార్, ఎస్సై సుధాకర్, ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్, విజయవాడ ఎస్సై వీర్రాజు, సిఐ దుర్గాప్రసాద్, విజయవాడ క్రైమ్ సీఐ శివాజీ, దేవరపల్లి ఎస్సై శ్రీహరి, భీమడోలు, ద్వారకాతిరుమల, దెందులూరు విలేకరులు రమేష్ ను అభినందించారు.

## 3వ తేదీన సిఎం జగన్ ఏలూరు రాక

**ముఖ్య కార్యకర్తలతో 'సిద్ధం' సభ వైసీపీ జిల్లా అధ్యక్షులు ఆళ్లనాని వెల్లడి**



**ఏలూరు కార్పొరేషన్,మేజర్‌న్యూస్ :** వచ్చే నెల 1వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగాల్సిన ఉమ్మడి తూర్పుగోదావరి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా జిల్లాల వైకాపా సన్నాహక సభ ఫిబ్రవరి 3వ తేదీకి మార్పు జరిగినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ప్రకటించారు. వాస్తవానికి ఫిబ్రవరి1వ తేదీన జాతీయ రహదారిలో గల ఆశ్రమ కళాశాల సమీపంలో సీఎం జగన్మోహన్‌రెడ్డిసభనిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు సభకు సంబంధించి అన్ని ఏర్పాట్లను వైసిపి నేతలు పూర్తి చేసిన నేపథ్యంలో అనివార్య కారణాలవల్ల ఫిబ్రవరి 1వ తేదీన జరగాల్సిన సీఎం బహిరంగ సభ ఫిబ్రవరి 3వ తేదీకి మార్పు జరిగినట్లు ఆళ్లనాని వెల్లడించారు. అందువల్ల ఈ మార్పును గమనించి వైసి పినేతలు, కార్యకర్తలు ఫిబ్రవరి 3వ తేదీన జరిగే సీఎం జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## క్షేత్రస్థాయిలో బూత్ ఇన్చార్జిలదే కీలకపాత్ర

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి**



**టి,నర్సాపురం,మేజర్ న్యూస్:** అతిత్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బూత్ ఇంచార్జీలదే కీలకపాత్ర అని రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి అన్నారు. టి.నర్సాపురం విజయలక్ష్మి థియేటర్ లో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ యూనిట్, బూత్ ఇంచార్జీలతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి రానున్న రెండు నెలలు బూత్ ఇంచార్జీలంతా తమ పరిధిలో కుటుంబ సాధికారిక సారధులను నియమించుకుని ప్రజల కష్టసుఖాలు తెలుసుకోవాలని సూచించారు.భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంతో అర్హులైన ప్రజలకు తెలుగుదేశం మిని మ్యానిఫెస్టో పథకాలను రిజిస్ట్రేషన్ చేయడం, ప్రతిరోజూ ఓటర్ వెరిఫికేషన్ చేయడం చేయాలని కోరారు.వైసిపి ప్రభుత్వం అక్రమ మార్గాలలో గెలవాలని చూస్తుందని, దీనిని అడ్డుకోవాల్సిన భాధ్యత క్షేత్రస్థాయిలో నాయకులపై వుందని,మళ్ళీ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెంది ప్రజలకు భవిష్యత్తు వుంటుందని జయ్యవరపు శ్రీరామమూర్తి పేర్కొన్నారు. దీనికోసం ఈ రెండు నెలలు టిడిపి శ్రేణులు 24గంటలు కష్టపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి ,క్లస్టర్ ఇంచార్జ్ సందేపూడి సాయి ,యూనిట్ ఇంచార్జీలు పెద్దిన శేఖర్, దవులూరి క్రిష్ణ ,బచ్చల వెంకటేశ్వరరావు, కాసనేని మాధవరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వాసిరెడ్డి రామ్మోహన్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి తోట లక్ష్మీ నారాయణ, బూత్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

# ఢిల్లీ పెరేడ్లో ఆంధ్రా టీం హల్చల్

**పతకాలతో మెరిసిన ఏలూరు జిల్లాకు చెందిన కొత్తపల్లి దంపతుల యోగా బృందం**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఢిల్లీ పరెడ్లో ఆంధ్రా బృందం హల్చల్ చేసింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు, ఆయుష్ శాఖ కేంద్ర మంత్రి శరభానంద్ సోనోవాల్, ఆంధ్రప్రదేశ్ ఆయుష్ కమీషనర్ డాక్టర్ ఎస్బీ రాజేంద్రకుమార్ ఇండియన్ రెవిన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) నేతృత్వంలో జోనల్ వ్జ్ గా ప్రతిభ కనబరిచిన యోగా శిక్షకులను ఎంపిక చేసి, ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు పంపారు. ఈ సందర్భంగా జోన్ 2 ఆయుష్ విభాగ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వెంకట కృష్ణ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు యోగాలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆయుష్ డిస్పెన్సరీల్లో రోగులకు, ప్రజలకు, విద్యార్థులకు నిత్యం యోగాపై అవగాహన కల్పిస్తూ యోగాంధ్రగా తీర్చిదిద్దుతున్న నలుగురు యోగా శిక్షకులను ఎంపికచేసి వారితో సహా ఢిల్లీలో కర్తవ్యపాత్ పరెడ్లో పాల్గొన్నామని డాక్టర్ వెంకట కృష్ణ తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి యోగాశిక్షకులను మెమోంటోలు, సర్టిఫికెట్, దుశ్శాలువాలతో సత్కరించారు. ఇంతటి భాగ్యం కల్పించడం తమ పూర్వజన్మ సుకృతమని ఏలూరు జిల్లాకు చెందిన యోగా శిక్షకుడు కొత్తపల్లి వినోద్ కుమార్ , భార్య కొత్తపల్లి రమ్యతులసి, అనంతరంపురం నుంచి కటకం కృష్ణవేణి, భర్త అమరనాథరెడ్డి, టెక్కలి నుంచి గేదెల వెంకటచంద్రశేఖరరావు, భార్య సుజాత, గుంటూరు నుంచి వచ్చిన బొమ్మలాపురం నరశింహరావు, శివజ్యోతి అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో ఆయుష్ విభాగ కన్సల్టెంట్ డాక్టర్ జి రంగనాధ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేవినేని వారి గూడెం ప్రాంతంలో పులి సంచారం

**- ఆవులుపై దాడి**





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్ :** దేవినేని వారి గూడెం పరిసర ప్రాంతాల్లో పులిసంచారం జరిగింది.దేవినేని వారి గూడెంలో ఆవులపై పులి దాడి చేసి గాయపరిచింది.ఈ సమాచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**అతిధులుగా హాజరైన మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు**





**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** మండలాల్లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాజీ మంత్రి వర్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు తో కలిసి ఆంధ్రప్రదేశ్ ,శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల గోపి ముఖ్య అతిథులుగా పాల్గొనీ ఓదూరు గ్రామములో రైతు భరోసా కేంద్రం సచివాలయము, వెల్నెస్ సెంటర్ ను సర్పంచ్ బుర్ర రవికుమార్ ఆధ్వర్యంలో 88.34 లక్షల పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు చేశారు, అలాగే ఆలమూరు గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబడిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ నాడు నేడు నిధులతో నిర్మాణం చేసిన పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు, వెలగలేరు గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం ను (25 లక్షలు) ప్రారంభోత్సవం చేసారు,25 కోట్ల రూపాయల వ్యయంతో మార్టేరు నుండి పాలకొల్లు రోడ్డు నిర్మాణానికి కవిటం గ్రామం వద్ద శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రి సుభాషిణీ, ఎంపీపీ కర్రీ వాసిరెడ్డి, సి హెచ్ హరిచంద్ర ప్రసాద్, ఇందుకూరి సాయిరాజు, సి హెచ్ రాంబాబు, ఎం సూరిబాబు, బి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మాట ఇచ్చాడు.... పేదల బ్రతుకులు నాశనం చేశాడు

**మాజీ మంత్రి పితాని సత్యనారాయణ**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ముందు మద్యం దుకాణాలు తీసివేస్తామని జగన్ రెడ్డి మాట ఇచ్చి నిలబెట్టుకోకుండా మోసం చేశారని మాజీమంత్రి టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ విమర్శించారు.ఆదివారం నత్త రామేశ్వరం, పంపనవారి పాలెం లో ప్రజల వద్దకు పితాని ఎన్నికల ప్రచారాన్ని తనదైన శైలిలో నిర్వహించారు. ఆర్టీసీ చార్జీలు నాలుగు సార్లు పెంచి ,విద్యుత్ చార్జీలు, చివరికి మద్యం ధరలు కూడా పెంచి పేదల బ్రతుకులను నాశనం చేశారని అన్నారు, తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఆచంట నియోజకవర్గం పోటీ చేస్తున్నానని సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పితాని సత్యనారాయణ ఓటర్ లను అభ్యర్థించారు.అడుగడుగునా మహిళలు వీరాచనాలు పలుకుతూ హారతులు పట్టారు. రాబోయేతెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలు, ఆడబిడ్డ నిధికింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు తల్లికి వందనంపథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారు,దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా ,అన్నదాతపథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం, యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని,పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు పథకాలను తెలుగుదేశం జనసేన ఉమ్మడి ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ టిడిపి అధ్యక్షులు కర్రీ లక్ష్మణ్ రెడ్డి, ఎంపీటీసీ టిఎన్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ కార్తీక్, బయ్యే బాలాజీ, మహమ్మద్ అలీ, వెంగళదాసు దానయ్య, చిటికెన తాతారావు, కర్రీ సుబ్బారెడ్డి, టిడిపి జనసేన కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనలకే పరిమితం అవుతున్న ఎమ్మెల్యే

**వైసీపీని అంతమొందించడానికి రాష్ట్ర ప్రజలంతా సంసిద్ధత**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** పరిపాలన చేతకాని జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు విమర్శించారు.. ప్రజా సమస్యలపై జనసేన పోరుబాటలో భాగంగా అశోక్ నగర్ లో ఆయన పర్యటిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.. తుగ్లక్ సైకో రెడ్డి పాలనకు రోజు దగ్గర పడ్డాయని అన్నారు.. జగన్ రెడ్డి అవినీతి పాలనకు రాష్ట్ర ప్రజలంతా విసుగు చెంది ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా వైసీపీ జగన్ రెడ్డిని, ఏలూరులో ఆళ్ల నానిని ఇంటికి పంపెద్దామా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు.. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ఏకైక సీఎం జగన్ రెడ్డిఅనిఎద్దేవచేశారు. జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం రావాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారని వివరించారు. జనసేన తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వం వస్తేనే మంచి పరిపాలన జరుగుతుందని ప్రజలంతా కోరుతున్నారని రెడ్డప్ప నాయుడు పేర్కొన్నారు. అంతకుముందు డివిజన్లో యువత, జనసైనికులు రెడ్డప్పల నాయుడుకి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. గజ మాలలు వేసి, మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. కాగాఈపాదయాత్రను ఇంత ఘనంగా నిర్వహించిన ప్రేమ్ కుమార్ కి, మోహన్ రావు కి, సుధాకర్ కి డివిజన్ కమిటీ వారికి అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.. మేము ప్రశాంతంగా జనసేన పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తుంటే ప్రజల్లో వస్తున్న అనూహ్యమైన స్పందన చూసి ఓర్వలేక పోలీసులు వైసిపి కార్యకర్తలు లాగా మా పార్టీ కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, శాసనసభ్యుడికి నిజంగా దమ్ముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి కానీ పోలీసులను పెట్టి దౌర్జన్యం చేయడం సరైన విధానం కాదని రెడ్డి అప్పల నాయుడు మండిపడ్డారు.. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ఉపాధ్యక్షులు సుందరనీడి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కావూరి వాణిశ్రీ,పల్లి విజయ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, బోండా రాము నాయుడు, వీరంకి పండు, జనసేన రవి, సోషల్ సర్వీస్ మురళి, వంశీ,దోసపర్తి రాజు,చిత్తరి శివ, నాగభూషణం, పైడి లక్ష్మణరావు,నూకల సాయి ప్రసాద్,బొద్దపు గోవింద్,బుద్ధా నాగేశ్వరరావు,స్థానిక నాయకులు చిట్టి, శ్యామ్,సునిల్, చందు, ఖలీల్, ప్రవీణ్, తంబి, చిన్న చందు, సుబ్బు, రాజేష్, వీర మహిళలు కుర్మా సరళ, జొన్నలగడ్డ సుజాత, ప్రమీల రాణి, తుమ్మపాల ఉమాదుర్గ, దుర్గా బీబీ, పావని తదితరులు పాల్గొన్నారు.

# ఛాంబర్స్ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక ఛాంబర్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బిఆర్ఆర్ అండ్ జికెఆర్ ఛాంబర్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు ఛాంబర్స్ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్-ఆదివారం నిర్వహించారు, జిల్లాలో పలు ప్రాంతాల నుంచి ఈ మెరిట్ స్కాలర్షిప్ టెస్ట్ కు 486 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి పాలకొల్లు ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య అత్యంత కీలకమైనదని ఇంటర్ తర్వాత వివిధ పోటీ పరీక్షలకు ఎంట్రన్స్ టెస్ట్ లకు హాజరై తమ ప్రతిభను నిరూపించుకోవాల్సిన సమయం అని, అటువంటి విద్యార్థులకు ఈస్కాలర్షిప్ టెస్ట్‌తమప్రతిభసామర్థ్యాన్ని తెలుసుకోవడానికి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ టెస్ట్ లో వచ్చిన మార్కుల బట్టి ఫీజులో రాయితీ ఇవ్వడంతో విద్యార్థుల తమ తల్లిదండ్రుల కలలను నెరవేర్చుట జరుగునని,ఈపోటీ పరీక్షలు నిర్వహించుట అభినందనీయమని అన్నారు.డాక్టర్ నిమ్మల రామానాయుడు చేతుల మీదుగా స్కాలర్షిప్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల చైర్మన్ కెవిఆర్ నరసింహారావు ఈ ప్రతిభా పరీక్షకు విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలుతెలియజేసినారు.కళాశాలసెక్రటరీమాట్లాడుతూ ఛాంబర్స్ కళాశాల యాజమాన్యం లాభోద్దేశంతో కాకుండా సేవ దృక్పథంతో విద్యార్థుల బహుముఖ ప్రజ్ఞావంతులుగా తయారు చేస్తూ వివిధ రంగాలలో శిక్షణ ఇస్తూ విద్యార్థి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నామని 2024 సంవత్సరంలోకళాశాలస్వర్ణోత్సవన్ని నిర్వహించుకోబోతున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి .వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోటీ పరీక్షకు హాజరైన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివిధ కళాశాలల యజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ స్కాలర్షిప్ టెస్ట్ కు హాజరైన విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్స్ ఎడిషనల్ చైర్మన్ తట్టవర్తి కృష్ణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి దేవరపు లక్ష్మీనారాయణ , కళాశాల ట్రెజరర్ జల్లూరి రామలింగేశ్వరరావు, గవర్నింగ్ బాడీ మెంబర్స్ ఇనుకొండ రంగారావు, వటం గణేష్, విశ్వనాథరాజు,యస్.కామేశ్వరరావు, ఛాంబర్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.ఓల్గ చేతుల మీదుగా అంద చేశారు.

## రూ.25 కోట్లతో పాలకొల్లు - మార్టేరు రోడ్డు విస్తరణ పనులు



**పోడూరు,మేజర్‌న్యూస్:** పాలకొల్లు మార్టేరు రోడ్డు విస్తరణ పనులకు 25 కోట్ల రూపాయలతో ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు, మాజీ మంత్రి ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య ,పోడూరు జడ్పిటిసి సభ్యులు గుంటూరు పెద్దిరాజు,పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పోడూరు మండల కన్వీనర్ పితాని సత్యనారాయణ, ఎంపీటీసీ చిట్టుగోలు ఆంజనేయులు జిల్లా సేవాదళ్ సెక్రెటరీ బొడ్డు సుబ్బారావు (బాబి) పోడూరు మండల సేవాదళ్ అధ్యక్షులుబీరరాజశేఖర్,పార్టీ అధ్యక్షులు గెద్దాడ వెంకటరమణ, పోడూరు మండల యూత్ అధ్యక్షులు దిగుమర్తి నాగరాజు, కోల వెంకట్రావు, పాతం శెట్టి నాగరాజు , బత్తుల సుధాకర్, అల్లు మురళి , దొంగ భాస్కర్ రావు , రత్న రాజు, రోడ్లు భవనాల శాఖ డిఈ బివి రమణ. ఏఈడిఎస్ఎన్ మూర్తి గ్రామపెద్దలుపార్టీముఖ్యనాయకులు పాల్గొన్నారు..

## దళిత నేతలు అవార్డులు పొందటం గర్వించదగ్గ విషయం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు మండలం రాచపట్నం గ్రామానికి చెందిన అద్దంకి కృష్ణ, పళ్లెం కిషోర్ ఆధ్వర్యంలో ఇటీవల ఏలూరులో జరిగినఅవార్డుల ప్రధాన ఉత్సవాన్ని పురస్కరించుకొని గౌతమ బుద్ధ ప్రచార ట్రస్ట్ వారిచే కైకలూరు నియోజకవర్గానికి సంబంధించి, బొడ్డు నోబుల్ జై భీమ్ రత్న అవార్డు అలాగే జక్కుల విజయ్ కుమార్ కు యువరత్న అవార్డు వచ్చినందుకు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవార్డులు మారు గ్రామాల దళితులు పొందడం చాలా గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు.

రాచపట్నం గ్రామస్తులు ఆదివారం కైకలూరులో గల రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొడ్డు నోబుల్ నివాసం వద్ద అవార్డు గ్రహీతలు ఇద్దరు బొడ్డు నోబుల్‌కి జక్కుల విజయకుమార్ ని ఘనంగా సన్మానించారు.ఈ నేపథ్యంలో సన్మానం గ్రహీత నోబెల్ మాట్లాడుతూ దళిత జాతిని గుర్తించి, నాకు సన్మానం చేయడం చాలా ఆనందదాయకంగా ఉందని ఎల్లప్పుడూ దళిత జాతికి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా ఎన్ని అవాంతరాలు ఎదురైనా ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు.

అలాగే విజయ్ కుమార్ మాట్లాడుతూ మాకు అవార్డులు వచ్చిన సందర్భంగా ఆ విషయాన్ని గుర్తించిన రాచపట్నం గ్రామస్తులు మమ్మల్ని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా ఎల్లప్పుడు నా దళిత జాతికి అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతి జాషువా, కొర్లపాటి ప్రవీణ్, అద్దంకి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.